
ఆంధ్రజ్యోతి

5



చిత్తూరు
జిల్లా వార్తలు

ఆదివారం 8 నవంబరు 2020


# ఏర్పేడులో స్కిల్ యూనివర్సిటీ: ఎమ్మెల్యే మధు

ఏర్పేడు, నవంబరు 7: ఏర్పేడు మండలంలో త్వరలో స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే బియ్యపు మధుసూదనరెడ్డి చెప్పారు. సీఎం జగన్ ప్రజా సంకల్ప యాత్ర మూడేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏర్పేడులో పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఏర్పేడు మండలంలో స్కిల్ యూనివర్సిటీతో పాటు అంతర్జాతీయ క్రికెట్‌స్టేడియం, ప్రైవేటు సెజ్‌లు ఏర్పాటు కానున్నట్లు చెప్పారు. మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ భక్తవత్సలం, డైరెక్టర్ గంగయ్య, వైసీపీ ఇన్‌చార్జి కిషోర్‌రెడ్డి, నాయకులు తిరుమలయ్య, శ్రీనివాసులు, భరత్, చంద్రశేఖర్, వెంకటకృష్ణారెడ్డి, చెంచు బాబు, జనార్దనరెడ్డి, మునిరత్నంరెడ్డి, ప్రభు, వెంగలరాయులు తదితరులు పాల్గొన్నారు.



ఎమ్మెల్యేకు స్వాగతం పలుకుతున్న వైసీపీ నాయకులు

# ఈనాడు చిత్తూరు

శుక్రవారం ఫిబ్రవరి 5, 2021 5


## ఐఐటీ తిరుపతికి రూ.1074 కోట్లు

ఈనాడు, దిల్లీ: తిరుపతి ఐఐటీ క్యాంపస్ పనులు చురుగ్గా సాగుతున్నాయని కేంద్ర విద్యాశాఖ మంత్రి రమేష్ పోఖ్రియాల్ నిశాంక్ తెలిపారు. రాజ్యసభ సభ్యుడు వై.ఎస్.చౌదరి అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. ఐఐటీ తిరుపతికి రూ.1074.4 కోట్లు మంజూరైతే రూ.737.03 కోట్లు, తిరుపతి ఐఐఎస్ఈఆర్‌కు రూ.1137.16 కోట్లు మంజూరైతే రూ.214.65 కోట్లు విడుదల చేశామని రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖిత పూర్వక సమాధానమిచ్చారు.

• దిల్లీ యూనివర్సిటీ పరిధిలోని శ్రీవేంకటేశ్వర కళాశాలలో 2016లో 77, 2017లో 92, 2018లో 90, 2019లో 91, 2020లో 126 మంది తాత్కాలిక బోధకులను నియమించినట్లు కేంద్ర మంత్రి రమేష్ పోఖ్రియాల్ తెలిపారు. రాజ్యసభలో ఓ ప్రశ్నకు ఆయన లిఖితపూర్వక సమాధానమిచ్చారు.

• ఏర్పేడులో రెండు గ్రీన్ ఫీల్డ్ ఎలక్ట్రానిక్స్ మ్యానుఫ్యాక్చర్ సంస్థలు, సత్యవేడు శ్రీసిటీలో ఒక సంస్థ ఉన్నాయని, వీటిలో కంపెనీల యాజమాన్యాలు రూ.6852 కోట్లు పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పుకొన్నాయని, ఇప్పటికే 9,782 మంది ఉద్యోగులను నియమించినట్లు కేంద్ర ఎలక్ట్రానిక్స్ శాఖ సహాయ మంత్రి సంజయ్ ధోత్రే తెలిపారు. రాజ్యసభ సభ్యుడు జీవీఎల్ నరసింహారావు అడిగిన ప్రశ్నకు కేంద్ర మంత్రి లిఖితపూర్వక సమాధానమిచ్చారు. రూ.6721.71 కోట్ల పెట్టుబడితో ఏర్పేడు మండలంలో మరో 26 సంస్థలు, శ్రీసిటీలో నాలుగు సంస్థలు ఉత్పత్తి ప్రారంభించనున్నాయని, వాటిలో 44,895 మందికి ఉపాధి లభించనుందని మంత్రి పేర్కొన్నారు.


ఈనాడు చిత్తూరు గురువారం ॥ అక్టోబరు 2018


## తిరుపతి ఐజర్‌కు నిధులు

మంగళం(తిరుపతి), న్యూస్‌టుడే: తిరుపతి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ సైన్స్ ఎడ్యుకేషన్, రీసెర్చ్(ఐజర్)కు కేంద్ర ప్రభుత్వం భారీగా నిధులు విడుదల చేసింది. ఇందుకు సంబంధించి బుధవారం ప్రధాని నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేబినెట్ ఆమోద ముద్రవేస్తూ నిధులు జారీ చేసిందని ఐజర్ డైరెక్టర్ కె.ఎస్.గణేష్ ఒక ప్రకటనలో తెలిపారు. ఐజర్‌కు రూ.1491.34 కోట్లు మంజూరయ్యాయని చెప్పారు. నిధులతో వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఇన్‌స్టిట్యూట్ భవనాలను నిర్మించాలని ఆదేశాలు వెలువడ్డాయని తెలిపారు. దాంతో ఐజర్ స్థాపన ఉద్దేశం నెరవేరుతుందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యనందించేందుకు, పరిశోధనలు నిర్వహించేందుకు అవకాశం లభిస్తుందని అన్నారు. అండర్ గ్రాడ్యుయేట్, పోస్టు గ్రాడ్యుయేట్, పీహెచ్‌డీ, ఇంటిగ్రేటెడ్ పీహెచ్‌డీ కోర్సుల నిర్వహణకు మార్గం సుగమమవుతుందన్నారు. నిధులు మంజూరు చేసినందుకు ప్రధానికి, కేంద్ర విద్యా, వైజ్ఞానిక మంత్రిత్వ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆంధ్రజ్యోతి
చిత్తూరు ● శుక్రవారం 14 ఫిబ్రవరి 2020

## వైజాగ్- చెన్నై కారిడార్


# పనులకు ఊపు

● విశాఖ నుంచి తిరుపతికి భూసేకరణ విభాగం తరలింపు

తిరుపతి, ఫిబ్రవరి 13 (ఆంధ్రజ్యోతి): విశాఖ-చెన్నై పారిశ్రామిక కారిడార్ పనులు ఇకపై వేగం పుంజుకోనున్నాయి. ఇప్పటివరకూ విశాఖలో ఉన్న భూసేకరణ విభాగాన్ని తిరుపతికి తరలించేందుకు రాష్ట్ర ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. ప్రాథమికంగా ఈ విభాగం తిరుపతిలో మూడేళ్ల పాటు ఉంటుంది. ఇందువల్ల భూసేకరణ పనులు స్పీడందుకోనున్నాయి. విశాఖపట్నం నుంచి ఉభయ గోదావరి జిల్లాలు, కృష్ణ, గుంటూరు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లాల మీదుగా చెన్నై వరకు 800 కిలోమీటర్ల మేరకు జాతీయ రహదారి వెంబడి పారిశ్రామికవాడలు ఏర్పాటు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం వైజాగ్-చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ పేరిట గతంలో మెగా ప్రాజెక్టు మంజూరు చేసింది. ఈ కారిడార్‌లో భాగంగా జిల్లా పరిధిలో శ్రీకాళహస్తి, ఏర్పేడు కేంద్రాలుగా పారిశ్రామికవాడల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. ఈ ప్రాంతాల్లో భూసేకరణ బాధ్యతలను ప్రస్తుతం తిరుపతి ఆర్డీవో చూస్తున్నారు. అయితే ఆర్డీవో నిత్యం ప్రొటోకాల్ బాధ్యతల్లో తలమునకలవుతున్న కారణంగా భూసేకరణ పనులు జిల్లాలో నత్తనడకన సాగుతున్నాయి. ఈ విషయం గుర్తించి ప్రభుత్వం ప్రత్యామ్నాయం కోసం అన్వేషించింది. విశాఖపట్నంలో ఈ కారిడార్ కోసం ప్రత్యేకంగా భూసేకరణ విభాగం, అలాగే రిహాబిలిటేషన్ అండ్ రీ సెటిల్‌మెంట్ విభాగం పేరుతో రెండు యూనిట్లు నడుస్తున్నాయి. ఈ రెండింటికీ డిప్యూటీ కలెక్టర్ స్థాయి రెవెన్యూ అధికారులు నేతృత్వం వహిస్తున్నారు. అక్కడ ఈ రెండు యూనిట్లు తమ తమ బాధ్యతలను దాదాపు నెరవేర్చేశాయి. దీంతో ఆ యూనిట్లు రెండూ చేసేందు పనేమీ లేక ఇంచుమించు ఖాళీగా ఉన్నాయి. దీంతో రెండు యూనిట్లలో ఒకదానిని తిరుపతికి తరలించ మంచిదని ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేర గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. విశాఖ నుం భూసేకరణ విభాగాన్ని తిరుపతికి తరలించే బాధ్యత ఏపీఐఐసీకి అప్పగించింది. ఈ తరలింపు కోసం అయ్ వ్యయాన్ని కూడా ఆ సంస్థే భరించనుంది. విశా నుంచి భూసేకరణ విభాగాన్ని తిరుపతికి తరలిం బాధ్యతను ఏపీఐఐసీకి అప్పగించింది. ఈ తరలిం కోసం అయ్యే వ్యయాన్ని కూడా ఆ సంస్థే భరించనుం కాగా తిరుపతిలో కొత్తగా ఏర్పాటు చేస్తున్న భూసేకర విభాగానికి అవసరమైన అధికారులను, సిబ్బంది కూడా ప్రభుత్వం సమకూర్చుతోంది. దానిలో భాగం స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ పోస్ట్ ఒకటి, డిప్యూ తహసీల్దార్ పోస్టులు మూడు, సీనియర్ స్పెష రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ పోస్టులు నాలుగు, సీనియ అసిస్టెంట్ పోస్టులు రెండు, సర్వేయర్ పోస్టులు మూడ జూనియర్ అసిస్టెంట్ పోస్ట్ ఒకటి, టైపిస్ట్ పోస్టు రెండు, అటెండర్ పోస్టులు ఐదు, చైన్‌మెన్ పోస్టు రెండు, డ్రైవర్ పోస్టు ఒకటి చొప్పున మొత్తం పోస్టులు మంజూరు చేసింది. వీటి బాధ్యత సీసీఎల్‌ అప్పగించింది. మొత్తం మీద ప్రభుత్వ నిర్ణయం విశాఖ-చెన్నై కారిడార్‌లో భాగమైన శ్రీకాళహస్తి, ఏర్పే ప్రాంతాల్లో పారిశ్రామికవాడల ఏర్పాటు ప్రక్రియ జోరందుకోనుంది.

# ఇనగలూరు వద్ద 'ఫుట్‌వేర్ సెజ్'

## 298 ఎకరాల కేటాయింపునకు రాష్ట్ర ప్రభుత్వ ఆమోదం



తిరుపతి సిటీ, అక్టోబరు 17: శ్రీకాళహస్తి మండలంలో రూ.700 కోట్లతో పాదరక్షల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు హాంకాంగ్‌కు చెందిన ఓ సెజ్ డెవలపర్ సంస్థ ముందుకొచ్చింది. ఇందుకోసం ఏర్పేడు- వెంకటగిరి మార్గంలోని ఇనగలూరు వద్ద 298 ఎకరాల భూమిని కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది. భూమి కేటాయింపు బాధ్యతను ఏపీఐఐసీ అధికారులకు అప్పగించారు. హాంకాంగ్‌కు చెందిన ఇంటెలిజెంట్ సెజ్ డెవలప్‌మెంట్ సంస్థ ప్రతినిధులు బుధవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిని కలిసి సెజ్ ఏర్పాటుకు భూమి కేటాయించాలని కోరగా అందుకు ఆయన అంగీకరించారు. ఈ పరిశ్రమ ఏర్పాటైతే శ్రీకాళహస్తి, ఏర్పేడు, నెల్లూరు జిల్లా వెంకటగిరి మండలాలకు చెందిన వందలాది మందికి ఉపాధి దొరకనుంది.

### రూ.350 కోట్లతో మొదటి దశ

ఇంటెలిజెంట్ సెజ్ డెవలప్‌మెంట్ సంస్థ వారు మొదటి దశలో రూ.350 కోట్లతో యూనిట్ ఏర్పాటు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం వద్ద అంగీకరించినట్టు తెలిసింది. సెజ్ హోదా వచ్చిన తరువాత మిగిలిన మొత్తాన్ని పెట్టుబడి పెడతామని ప్రభుత్వానికి హామీ ఇచ్చినట్లు సమాచారం. ఈ పరిశ్రమ ఏర్పాటుకు అవసరమైన 298 ఎకరాల భూమిని ఏపీఐఐసీ ఎకరా రూ.6.5 లక్షల వంతున కేటాయించనున్నట్లు తెలిసింది. అయితే ఈ విషయం అధికారికంగా ప్రకటించాల్సి ఉంది. రవాణా, నీటి సౌకర్యం అనుకూలంగా ఉండటంతో ఇనగలూరు వద్ద పరిశ్రమ ఏర్పాటు చేయడానికి ఇంటెలిజెంట్ సెజ్ డెవలప్‌మెంట్ సంస్థ ముందుకు వచ్చినట్లు తెలిసింది. ఈ మేరకు ప్రభుత్వంతో ఈ సంస్థ త్వరలోనే ఒప్పందం కుదుర్చుకోనున్నట్లు సమాచారం.

### 'తూర్పు'న పారిశ్రామిక పరుగులు


జిల్లాలోని తూర్పు మండలాల్లో ఇప్పటికే పలు పరిశ్రమలు ఏర్పాటయ్యాయి. మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. సత్యవేడు, వరదయ్యపాళెం మండలాల్లో విస్తరించిన శ్రీసిటీ పారిశ్రామికవాడలో ఇప్పటికే 120 పరిశ్రమలు ఉత్పత్తులు ప్రారంభించాయి. మరో 65 పరిశ్రమలు వివిధ దశల్లో ఉన్నాయి. ఉత్పత్తులు ప్రారంభించిన పరిశ్రమల్లో దాదాపు 50వేల మందికి ఉపాధి అవకాశాలు లభిస్తున్నాయి. ఇక శ్రీకాళహస్తి నియోజకవర్గ పరిధిలోని ఏర్పేడు మండలంలో సెల్‌కాన్, డిక్సన్ పరిశ్రమలు తమ ఉత్పత్తులు ప్రారంభించాయి. ఈ పరిశ్రమల ద్వారా ఏర్పేడు, రేణిగుంట, శ్రీకాళహస్తి మండలాలకు చెందిన వందలాది మందికి ఉపాధి దొరుకుతోంది. ఏర్పేడు మండలం వికృతమాల సమీపంలో చైనాకు చెందిన టీసీఎల్ పరిశ్రమ దాదాపు రూ.2400 కోట్ల పెట్టుబడితో ఏర్పాటవుతోంది. ఇదే మండలంలోనే రాక్‌మెన్ అల్లాయ్ వీల్ పరిశ్రమ ఏర్పాటుకు సన్నాహాలు జరుగుతున్నాయి. తొట్టంబేడు మండలంలో కజారియా, గ్రీన్‌ప్లై పరిశ్రమలు ఇప్పటికే ఉత్పత్తులు ప్రారంభించాయి. తాజాగా ఇనగలూరు వద్ద ఇంటెలిజెంట్ సెజ్ డెవలప్‌మెంట్ సంస్థ వారు రూ.700కోట్లతో పాదరక్షల తయారీ పరిశ్రమ ఏర్పాటుకు ముందుకు రావడంతో ఈ ప్రాంత వాసులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

### పరిశ్రమల కోసం 24వేల ఎకరాలు

శ్రీకాళహస్తి, తొట్టంబేడు, బుచ్చినాయుడుకండ్రిగ మండలాల్లో పరిశ్రమల స్థాపన కోసం సుమారు 24 వేల ఎకరాలను సేకరిస్తున్నారు. శ్రీకాళహస్తి మండలంలోని పోలి, వాంపల్లె, ఎంపేడు, ఇనగలూరు, వెలంపాడు, ఓబులాయపల్లె తదితర గ్రామాల్లో సుమారు 7,500 ఎకరాలు సేకరించాలని రెవెన్యూ అధికారులు లక్ష్యంగా ఎంచుకున్నారు. అదేవిధంగా తొట్టంబేడు మండలంలోని రౌతుసూరమాల, కాసరం, చాటిపర్తి తదితర గ్రామాల పరిధిలో పరిశ్రమల కోసం భూసేకరణ జరుగుతోంది. ఇక బుచ్చినాయుడుకండ్రిగ మండలంలోని ఆలత్తూరు, కొత్తపాళెం, భవానీ శంకరాపురం, షత్తేరి, పెద్దపాలేడు, పల్లమాల తదితర గ్రామాల్లో పరిశ్రమల కోసం భూసేకరణ చేస్తున్నారు. ఏర్పేడు మండలంలో కూడా పరిశ్రమల కోసం భూ సేకరణ జరుగుతోంది. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఆయా మండలాల రెవెన్యూ అధికారుల సర్వే చేస్తున్నారు. భూసేకరణ తరువాత ఆ భూమిని ఏపీఐఐసీకి అప్పగించనున్నారు.

# మన్నవరంలో సోలార్ ఉపకరణాల తయారీ

- యూనిట్ ఏర్పాటుపై రాష్ట్రం దృష్టి
- కేంద్రం అభివృద్ధి చేయనున్న మూడింటిలో ఒకటి ఇక్కడ నెలకొల్పేలా రాష్ట్రం ప్రణాళిక
- ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లకు ఇప్పటికే కేంద్రం ఆహ్వానం
- ఈ విషయమై ఇప్పటికే కేంద్రానికి రాష్ట్రం ప్రతిపాదన



సాక్షి, అమరావతి: చిత్తూరు జిల్లా మన్నవరంలో భారీ విద్యుత్ ఉపకరణాల తయారీ యూనిట్ ఏర్పాటు చేయాలన్న దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి కలను నిజంచేసే దిశగా రాష్ట్ర ప్రభుత్వం అడుగులు వేస్తోంది. ప్రభుత్వరంగ సంస్థ ఎన్టీపీసీ–బీహెచ్ఈఎల్‌తో కలిసి 750 ఎకరాల్లో ఈ యూనిట్ ఏర్పాటుకు అంకురార్పణ చేయగా ఆయన మరణానంతరం అది అటకెక్కింది. కానీ, ప్రస్తుత సీఎం వైఎస్ జగన్ సర్కార్ మన్నవరంలో సోలార్ వంటి పునరుత్పాదక విద్యుత్‌కు సంబంధించిన ఉపకరణాల తయారీ యూనిట్ ఏర్పాటుకు ప్రణాళిక సిద్ధంచేస్తోంది. అలాగే, ఆత్మ నిర్భర్ భారత్‌లో భాగంగా పునరుత్పాదక ఇంధన ఉపకరణాల దిగుమతులను తగ్గించుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మూడు మాన్యుఫాక్చరింగ్ జోన్స్‌ను అభివృద్ధి చేస్తోంది. ఇందుకు ఇష్టమైన రాష్ట్రాలు, భాగస్వామ్య కంపెనీల నుంచి ఆసక్తి వ్యక్తీకరణ బిడ్లను ఆహ్వానిస్తూ తాజాగా టెండర్లను పిలిచింది. వీటిలో.. ఇప్పటికే ఉన్న రెండు విద్యుత్ ఉపకరణాల తయారీ కేంద్రాలను (బ్రౌన్‌ఫీల్డ్) సోలార్ ఉపకరణాల యూనిట్లుగా మార్చడంతోపాటు వీటికి అదనంగా మరో గ్రీన్‌ఫీల్డ్ యూనిట్‌ను ఏర్పాటు చేయనున్నారు. ఇందులో.. బ్రౌన్‌ఫీల్డ్ విభాగంలో మన్నవరాన్ని అభివృద్ధిచేసేలా రాష్ట్ర ప్రభుత్వం రంగం సిద్ధంచేస్తోంది. ఒక్కొక్కటి రూ.1,000 కోట్లతో అభివృద్ధి చేయనున్న ఈ యూనిట్లలో రూ.400 కోట్లు కామన్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఫెసిలిటీ (సీఐఎఫ్), కామన్ టెస్టింగ్ ఫెసిలిటీ (సీటీఎఫ్)లకు గ్రాంట్ రూపంలో ఇవ్వనున్నట్లు కేంద్రం తెలిపింది. రాష్ట్రాలు కానీ, భాగస్వామ్య కంపెనీలుగానీ ముందుకు రావచ్చని, ఆసక్తి కలిగిన సంస్థలు మే 4లోగా బిడ్లు దాఖలు చేయాలని కోరింది.

**అవకాశాన్ని అందిపుచ్చుకుంటూ..**

ఇక మన్నవరంలో భారీ విద్యుత్ ఉపకరణాల తయారీ కేంద్రం కోసం నాటి దివంగత సీఎం వైఎస్ రాజశేఖరరెడ్డి భూములను కేటాయించారు. 2010లో అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్ ఎన్టీపీసీ–బీహెచ్ఈఎల్ యూనిట్‌కు శంకుస్థాపన చేశారు. కానీ, ఒక్కసారిగా థర్మల్ విద్యుత్‌కు డిమాండ్ తగ్గడంతో ఈ కేంద్రం నామమాత్రంగా ఉండిపోయింది. అనంతరం.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టినప్పటి నుంచి మన్నవరంలో భారీ ఉపకరణాల తయారీ యూనిట్‌ను ఏర్పాటుచేసే నిమిత్తం కేంద్రానికి పలు ప్రతిపాదనలు పంపారు. అలాగే, దివంగత మంత్రి మేకపాటి గౌతమ్‌రెడ్డి నవంబర్ 11, 2021లో కేంద్రమంత్రి పీయూష్ గోయెల్‌ను కలిసి పీఎల్ఐ (ప్రొడక్షన్ లింక్డ్ ఇన్సెంటివ్) స్కీం కింద మన్నవరంలో విద్యుత్ ఉపకరణాల తయారీ కేంద్రాన్ని ఏర్పాటుచేయాలని విజ్ఞప్తి చేశారు. అలాగే, ఈ ఏడాది జనవరిలో కేంద్ర విద్యుత్ శాఖ మంత్రిని కలిసి ప్రతిపాదిత మూడు విద్యుత్ ఉపకరణ తయారీ కేంద్రాల్లో ఒకటిగా మన్నవరాన్ని ఎంచుకోవాల్సిందిగా కోరారు. ఇక కేంద్ర ప్రభుత్వం మూడు పునరుత్పాదక విద్యుత్ పరికరాల యూనిట్లను ఏర్పాటుచేయడానికి ముందుకు వస్తుండటంతో ఈ అవకాశాన్ని రాష్ట్ర ప్రభుత్వం వినియోగించుకోనుందని ఏపీఐఐసీ వీసీ, ఎండీ జవ్వాది సుబ్రమణ్యం 'సాక్షి'కి తెలిపారు. ప్రస్తుతం ఈ భూమి ఎన్టీపీసీ–బీహెచ్ఈఎల్‌కు కేటాయించారని.. దీన్ని ఏ విధంగా భాగస్వామ్య కంపెనీగా ఏర్పాటు చేయాలన్న అంశాన్ని పరిశీలించి బిడ్డింగ్‌లో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు.

ఈనాడు

THE LARGEST CIRCULATED TELUGU DAI

తిరుపతి 23-7-2018 సోమవారం ఏటీ సంపుటి 44 . సంచిక 344




# తిరుపతి ఐఐటీకి రూ.976 కోట్లు

- ఏపీ ఎన్ఐటీకి రూ.365.23 కోట్లు
- తెలుగు జాతీయ సంస్థలకు హెఫా రుణం

ఈనాడు, హైదరాబాద్: మౌలిక వసతులు, పరిశోధనలకు అవసరమైన సౌకర్యాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం తాజాగా 12 ఐఐటీలు, ఎన్ఐటీలకు రూ. 8049.47 కోట్ల రుణాన్ని మంజూరు చేసింది. ఉన్నత విద్య నిధుల సంస్థ(హెఫా) ద్వారా కేంద్రం రుణాలు ఇస్తుండగా.. ఈ మేరకు ప్రాజెక్టు ఆమోదిత మండలి(పీఏబీ) ఆమోదం తెలిపింది. అందులో తెలుగు రాష్ట్రాల్లోని రెండు ఐఐటీలు, ఒక ఎన్ఐటీ కూడా ఉన్నాయి. కొద్ది రోజుల క్రితం దేశవ్యాప్తంగా 5 ఐఐటీలు, ఒక ఎన్ఐటీకి రూ.2 వేల కోట్ల రుణం ఇచ్చేందుకు ఆమోదం తెలపగా తాజాగా 12 విద్యాసంస్థలకు పచ్చజెండా ఊపింది. హైదరాబాద్ ఐఐటీకి రూ.500 కోట్లు, తిరుపతి ఐఐటీకి రూ.976.69 కోట్లు, ఏపీ ఎన్ఐటీకి రూ.365.23 కోట్లు ఇచ్చేందుకు బోర్డు ఆమోదం తెలిపింది. ఇంకా ఐఐటీ జమ్మూకు రూ.1085.04 కోట్లు, ఐఐటీ ధార్వాడ్‌కు రూ.1062.83 కోట్లు, ఐఐటీ పాలక్కాడ్‌కు రూ.1217.40 కోట్లు, ఐఐటీ రోపర్ రూ.443.13 కోట్లు, ఐఐటీ జోధ్‌పూర్ రూ.220 కోట్లు, ఐఐటీ బిలాయ్ రూ.983.95 కోట్లు, ఐఐటీ పటనాప్ రూ.365 కోట్లు, మరో రెండు ఐఐటీలకు రుణం మంజూరు చేసేందుకు ఈనెల 20న హెఫా ప్రాజెక్టు ఆమోదిత మండలి ఆమోదం తెలిపింది. ఈ రుణాన్ని 10 సంవత్సరాల్లో తిరిగి చెల్లించాల్సి ఉంటుంది. వడ్డీని మాత్రం కేంద్రం బ్యాంకుకు చెల్లిస్తుంది. ఎన్ఐటీ వరంగల్‌కు త్వరలోనే రుణం మంజూరు కానుంది. హైదరాబాద్ కేంద్రీయ విశ్వవిద్యాలయం(హెచ్‌సీయూ) కూడా రుణం కోసం ప్రతిపాదనలను త్వరలో సమర్పించనుంది. మొత్తం హెఫా కింద రూ.1.10 లక్షల కోట్లు ఇవ్వాలని కేంద్రం లక్ష్యంగా పెట్టుకోగా ఇప్పటివరకు 18 విద్యాసంస్థలకు రూ.10 వేల కోట్లు మంజూరు చేశారు.

సాక్షి 24/7
చిత్తూరు
శనివారం 15-12-2018
CHITTOOR
గరిష్టం 29.0 / కనిష్టం 21.0

# రూ.45 కోట్లతో ఐసర్ సమ్మర్ ట్యాంకు



కళాశాలలో పర్యటిస్తున్న కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న

ఏర్పేడు: మండలంలో నిర్మిస్తున్న ఐసర్, ఐఐటీ విద్యాసంస్థల తాగునీటి అవసరాల కోసం రూ.45 కోట్లతో సమ్మర్ ట్యాంకును నిర్మిస్తున్నట్లు కలెక్టర్ పీఎస్ ప్రద్యుమ్న తెలిపారు. శుక్రవారం మండలంలోని జంగాలపల్లి వద్ద నిర్మిస్తున్న ఐసర్ ప్రహరీగోడ, విద్యార్థుల వసతి గృహాల సముదాయాలను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ మండలంలోని తెలుగుగంగ కాలువ నుంచి తాగునీటిని ఐసర్ సమ్మర్ స్టోరేజ ట్యాంకుకు తీసుకురానున్నట్లు వివరించారు. ఐసర్‌లో 8500 మీటర్ల ప్రహరీగోడ పనులు పూర్తయ్యాయని చెప్పారు. ప్లాస్టింగ్ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని పంచాయతీ రాజ్, ఆర్అండ్‌బీ డీఈలు నాగరాజు, సహదేవరెడ్డిని ఆదేశించారు. హాస్టల్ సముదాయ పనులు వేగవంతంగా పూర్తిచేయాలని ఐసర్ అసిస్టెంట్ రిజిస్ట్రార్ చందన మెహతాకు సూచనలిచ్చారు. అనంతరం పల్లం గ్రామంలో జరిగిన గ్రామదర్శినిలో పాల్గొని సీసీ రోడ్లను పరిశీలించారు. రోడ్లను రోజూ శుభ్రం చేసేలా చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ చిన్నరెడ్డప్పను ఆదేశించారు. పల్లం ఉన్నత పాఠశాల ప్రహరీగోడను వెంటనే నిర్మించాలన్నారు. ఎస్సీ కాలనీలో అంగన్‌వాడీ కేంద్రం, ప్రాథమిక పాఠశాల, చెరువులను పరిశీలించారు. కార్యక్రమంలో పంచాయతీ రాజ్ ఏఈ వెంకటాచలం, టీడీపీ మండల అధ్యక్షుడు పొన్నారావు, తదితరులు పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి
శుక్రవారం 22-1-2016
తిరుపతి సిటీ

# రాష్ట్రంలో 4 ఐటి పార్కులు


## విశాఖ, అనంతపురం, విజయవాడల్లో భూముల కేటాయింపు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో నాలుగు ఐటి పార్కులను అభివృద్ధి చేయాలని ఇన్‌ఫర్మేషన్ టెక్నాలజీ శాఖ నిర్ణయించింది. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్‌లో ఐటీ రంగం అభివృద్ధి అంతా హైదరాబాద్‌కే పరిమితమైనట్లు కాకుండా రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఈ పార్కులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. తొలుత విశాఖపట్నాన్ని ఐటీ హబ్‌గా తీర్చిదిద్దాలని నిర్ణయించినప్పటికీ.. ఈ రంగాన్ని మరింత విస్తరింపజేసే ఉద్దేశంతో విజయవాడ, అనంతపురంలలో కూడా పార్కులను ఏర్పాటు చేయాలని భావించింది. ఇందులో భాగంగానే విశాఖలోని కాపులుప్పాడలో 600 ఎకరాలు, విజయవాడలోని వీరపనేనిగూడెంలో 200 ఎకరాలు, చిత్తూరు జిల్లా ఏర్పేడులో 758 ఎకరాలు, అనంతపురం జిల్లా టేకులోడు వద్ద 500 ఎకరాలలో ఐటీ పార్కులను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. ఈ ఏడాది మార్చి నాటికి ఐటీ పార్కుల కోసం ఏపీఐఐసీ భూములను అప్పగించనుంది. అనంతపురం, చిత్తూరు జిల్లాలోని ఐటీ పార్కుల పట్ల పలు ఐటీ దిగ్గజ సంస్థలు ఆసక్తి చూపుతున్నాయని ఐటీ శాఖ వర్గాలంటున్నాయి. బెంగళూరు, చెన్నై విమానాశ్రయాలు దగ్గరగా ఉండడం, మౌలిక సదుపాయాలు బాగుండంతో అనంతపురం, చిత్తూరు జిల్లాల్లో తమ కార్యకలాపాలు చేపట్టేందుకు కంపెనీలు సిద్ధమయ్యాయని ఆ వర్గాలు వివరిస్తున్నాయి.

ఆంధ్రజ్యోతి

చిత్తూరు


16 పేజీలు



బుధవారం 23-10-2013

# మన్నవరానికి 'ఐటీ' వరం

## 4 వేల ఎకరాల్లో ఐటీఐఆర్ ప్రతిపాదన • రెండు రోజుల్లో సంస్థ ప్రతినిధుల పరిశీలన



మన్నవరంలో ఎన్‌బీపీపీఎల్ పరిశ్రమకు ఏర్పాటుచేసిన బోర్డు

మన్నవరానికి మరో ప్రాజెక్టు వచ్చింది. ఇప్పటికే ఎన్‌బీపీపీఎల్ అధ్వర్యంలో రూ.6వేల కోట్ల అంచనాతో విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. ఇప్పుడు 4 వేల ఎకరాల్లో సమాచార సాంకేతిక పరిజ్ఞాన పెట్టుబడి ప్రాంతం (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్)ను ఏర్పాటు చేసే దిశగా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. దీనిపై ఐటీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య చేసిన ప్రకటన.. జిల్లాలోని నిరుద్యోగుల్లో ఆశలు నింపింది. ఈ ప్రాజెక్టు కార్యరూపం దాలిస్తే ఐటీ రంగంలో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి.

ఆంధ్రజ్యోతి

చిత్తూరు

# మన్నవరానికి మరో వరం

శ్రీకాళహస్తి: శ్రీకాళహస్తి మండలం మన్నవరానికి మరోవరం లభించనుంది. 4 వేల ఎకరాల్లో సమాచార సాంకేతిక పరిజ్ఞాన పెట్టుబడి ప్రాంతం (ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ ఇన్వెస్ట్‌మెంట్ రీజియన్)ను ఏర్పాటు చేయాలని ప్రభుత్వం సంకల్పించింది. మరో రెండు రోజుల్లో కన్సల్టెన్సీ ప్రతినిధులు ఈ ప్రాంతాన్ని పరిశీలించనున్నారు. ఇదే నియోజకవర్గంలోని విమానాశ్రయ సమీపంలోనూ ఐటీఐఆర్ నిర్మించడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇవే నిజమైతే ఐటీ రంగంలో వేలాది మందికి ఉపాధి అవకాశాలు లభించనున్నాయి. చిత్తూరు, నెల్లూరు జిల్లాల సరిహద్దుల్లోని మన్నవరంలో ఇప్పటికే ఎన్‌బీపీపీఎల్ ఆధ్వర్యంలో రూ.6వేల కోట్ల అంచనాతో విద్యుత్ ఉపకరణాల తయారీ ప్రాజెక్టు నిర్మిస్తున్న సంగతి తెలిసిందే. 2010 సెప్టెంబర్ 1న ప్రధానమంత్రి మన్మోహన్ సింగ్ ఈ ప్రాజెక్టుకు భూమి పూజ చేశారు. ప్రస్తుతం ఈ ప్రాజెక్టు నిర్మాణ దశలో ఉంది. మన్నవరం సమీపంలో 4 వేల ఎకరాల్లో ఐటీఐఆర్ ఏర్పాటు చేయనున్నట్లు రాష్ట్ర ఐటీ మంత్రి పొన్నాల లక్ష్మయ్య ప్రకటించారు. రేణిగుంట విమానాశ్రయం సమీపంలోనూ ఇదే తరహాలో ఐటీఐఆర్ ఏర్పాటుకు ప్రతిపాదించారు. ఈ రెండు ప్రాంతాల్లో ప్రభుత్వభూమి విస్తారంగా ఉండటం, రవాణా వసతులు అనుకూలంగా ఉన్నాయి. విమానాశ్రయం, రైల్వేమార్గం మంచి అనుకూలం. ఇక నెల్లూరు జిల్లాలోని కృష్ణపట్నం ఓడరేవు కూడా సమీపంలోనే ఉంది. తిరుపతిలోనూ ఐటీ రంగం అభివృద్ధి చేయాలనే ప్రధాన లక్ష్యంతో మన్నవరం, రేణిగుంట ప్రాంతంలో ఐటీఐఆర్‌కు ప్రతిపాదన చేశారు. ఇది కార్యరూపం దాలిస్తే సాఫ్ట్‌వేర్ ఉద్యోగాల కోసం హైదరాబాదు, చెన్నై, బెంగళూరు వెళ్లే పని ఉండదు.

ఆంధ్రజ్యోతి
www.andhrajyothi.com

# పరిశ్రమకు పట్టం

## తిరుపతి కేంద్రంగా రెండు పారిశ్రామికవాడలు

ఏర్పేడు-వెంకటగిరి,
ఏర్పేడు- సత్యవేడు మధ్య..

సీమ, నెల్లూరు జిల్లాల్లో
లక్షలాది యువతకు ఉపాధి

లేక్ సిటీగా తిరుపతి..
మహానగరంగా అభివృద్ధి

జన్మభూమికి అడ్డొస్తే ఊరుకోం

విపక్షాలకు ప్రజలే బుద్ధి చెప్పాలి

తిరుపతి జన్మభూమిలో సీఎం



ఐసీడీఎస్ స్టాల్‌లో చిన్నారికి అన్నప్రాశన చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు

తిరుపతి, జనవరి 7 (ఆంధ్రజ్యోతి): తిరుపతి కేంద్రంగా రెండు పారిశ్రామికవాడలు రాబోతున్నాయని సీఎం చంద్రబాబు ప్రకటించారు. ఏర్పేడు- వెంకటగిరి మధ్య జపాన్ సహకారంతో పెద్ద పారిశ్రామికవాడ రాబోతోందన్నారు. దీనికి సంబంధించి జైకాతో చర్చలు జరుగుతున్నాయన్నారు. ఏర్పేడు- సత్యవేడు మధ్య మరో పారిశ్రామిక వాడ వస్తుందని తెలిపారు. ఈ పారిశ్రామిక వాడల రాకతో రాయలసీమ, నెల్లూరు జిల్లాల యువతకు లక్షలాది ఉద్యోగాలు అందుబాటులోకి వస్తాయన్నారు. తిరుపతిలో గురువారం జరిగిన జన్మభూమి సభకు చంద్రబాబు హాజరయ్యారు. సభలో మాట్లాడుతూ పవిత్రమైన తిరుపతి నగరాన్ని మెగా సిటీగా తీర్చిదిద్దుతానని, లేక్ సిటీగా అభివృద్ధి చేస్తానని ప్రకటించారు. చంద్రగిరి, తిరుపతి, ఏర్పేడు మధ్య ఉన్న వంద చెరువులను సుందరంగా తీర్చిదిద్ది తిరుపతిని లేక్ సిటీగా అభివృద్ధి చేస్తానన్నారు. తిరుపతి సమీపంలోని అవిలాల చెరువును హైదరాబాద్‌లోని కాసు బ్రహ్మానందరెడ్డి పార్కు కన్నా మిన్నగా అభివృద్ధి చేస్తామన్నారు. 'తిరుపతి నాకు రాజకీయ గుర్తింపు ఇచ్చింది. అలాంటి నగరాన్ని మెగా సిటీగా అభివృద్ధి చేస్తా. తిరుపతి ప్రజల రుణం తీర్చుకుంటా' అని చంద్రబాబు ప్రకటించారు. ఈ ఏడాది జూన్ నాటికి హంద్రీ-నీవా ప్రాజెక్టు

మిగతా 8వ పేజీలో..

### భూమిలో నీరు..
### బ్యాంక్ బ్యాలెన్స్ ఒకటే

జలవనరులపై జన చైతన్యం

కర్నూలు జిల్లా స్ఫూర్తిగా ముందుకు

జలవనరులపై గ్రామస్థాయి ప్రదర్శనలు

ఊరూరా సంక్రాంతి పోటీలు

అధికారులతో సీఎం టెలికాన్ఫరెన్స్


8

6
ఆంధ్రజ్యోతి బిజినెస్
తిరుపతి
మంగళవారం 25 జూలై 2017

# ఏర్పేడులో హార్డ్‌వేర్ క్లస్టర్

## ఎస్ఎసి గ్రీన్‌సిగ్నల్... కడపలో బయో మెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా ఏర్పేడు మండలంలో హార్డ్‌వేర్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల క్లస్టర్ ఏర్పాటు కోసం అవసరమైన పర్యావరణ అనుమతులకు రాష్ట్ర ఎక్స్‌పర్ట్ అప్రైజల్ కమిటీ (ఎస్ఎసి) సిఫారసు చేసింది. కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో ఏర్పాటైన ఎస్ఎసి రెండు రోజులపాటు విశాఖలో సమావేశమై పలు ప్రాజెక్టులకు పర్యావరణ అనుమతులపై చర్చించింది. కమిటీ చైర్మన్ వివిఎస్ఆర్‌కె ప్రసాద్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి బివిఎ ప్రసాద్, సభ్యులు పాల్గొన్నారు. చిత్తూరు జిల్లా ఏర్పేడులో రూ.280 కోట్లతో 500 ఎకరాల్లో హార్డ్‌వేర్ ఎలక్ట్రానిక్ ఉత్పత్తుల క్లస్టర్ ఏర్పాటుకు ప్రభుత్వం నిర్ణయించి పర్యావరణ అనుమతులకు దరఖాస్తు పంపింది. అలాగే కడప జిల్లాలో రూ.1.25 కోట్లతో రోజుకు 800 కిలోల బయోమెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్ ప్లాంట్ ఏర్పాటు ప్రతిపాదన వచ్చింది. కడప జిల్లాలో ఆస్పత్రుల నుంచి సేకరించే వ్యర్థాలను ట్రీట్ చేయడానికి తేజ ఎన్విరో కేర్ అనే సంస్థ ముందుకువచ్చింది. కృష్ణా జిల్లా జగ్గయ్యపేటలో మూతపడిన లైఫ్ సైన్స్ ప్లాంట్‌ను తిరిగి ప్రారంభించేందుకు కొందరు పారిశ్రామికవేత్తలు దరఖాస్తు చేశారు. విశాఖ జిల్లాలో బయో మెడికల్ వేస్ట్ ట్రీట్‌మెంట్‌కు వశిష్ఠ అనే సంస్థ ముందుకువచ్చింది. రాంబిల్లి మండలంలో రూ.3.25 కోట్లతో రోజుకు మూడు టన్నుల వేస్ట్‌ను ట్రీట్ చేయడానికి ప్రతిపాదించిన ఈ ప్లాంట్‌కు పర్యావరణ అనుమతుల కోసం కమిటీ సిఫారసు చేసింది. విశాఖ నగర నడిబొడ్డున రూ.60 కోట్లతో నవరత్న అనే కంపెనీ భారీ షాపింగ్ కాంప్లెక్స్‌కు చేసిన ప్రతిపాదనలు పరిశీలించిన కమిటీ పర్యావరణ అనుమతులకు సిఫార్సు చేసింది.



ధరలు గ్రామీణ
లేకపోవడమే కారణ
జియో ప్రకటించిన
ల రాబడి మార్కెట్
ి పెరగనుంది. అయితే

ఈనాడు
చిత్తూరు
శనివారం 24 డిసెంబరు 2016 20 పేజీలు

# పండగ నాటికి నిండుగా!

- తిరుపతికి చేరిన రూ.140 కోట్లు
- నేడు మైసూరు నుంచి మరో రూ.610 కోట్లు సరఫరా




**తిరుపతి(భవానీనగర్), న్యూస్‌టుడే**
వరుసగా వస్తున్న పర్వదినాలకు నగదు సమస్య రాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటోంది. క్రిస్మస్, ఆంగ్ల సంవత్సరాది, వైకుంఠ ఏకాదశి, సంక్రాంతి తదితర పండుగల నాటికి జిల్లాలోని బ్యాంకులకు ఆర్బీఐ నుంచి సరిపడా నగదు సరఫరా కానుంది. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విజ్ఞప్తి మేరకు ఈ నెలాఖరులోగా రాష్ట్రానికి రూ.4 వేల కోట్ల డబ్బు రానున్నట్లు రిజర్వు బ్యాంకు వర్గాల సమాచారం. రాష్ట్రంలోని 13 జిల్లాల్లో 130 బ్యాంకులు 7007 బ్రాంచీల ద్వారా సుమారు ఐదు కోట్ల మంది ప్రజలకు బ్యాంకింగ్ సేవలు అందిస్తున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు నగదు నిల్వలను అందించేందుకు రిజర్వు బ్యాంకు ఒక విధానాన్ని రూపొందించింది. హైదరాబాద్, మైసూరు ... మిగతా 7లో



## 28న తిరుమలకు రాష్ట్రపతి

**చిత్తూరు(జిల్లా సచివాలయం), న్యూస్‌టుడే:** రాష్ట్రపతి ప్రణబ్ ముఖర్జీ ఈనెల 28న తిరుమలకు రానున్నట్లు కలెక్టర్ సిద్ధార్థ్ జైన్ వెల్లడించారు. శీతాకాల విడిది కోసం హైదరాబాదుకు వచ్చిన రాష్ట్రపతి.. ఈనెల 28న ఉదయం 11 గంటలకు [illegible] ద్మావతి అతిథి గృహంలో బస చేస్తారు. 27న ఉదయం 9.45 గంటలకు ఎస్వీయూకు చేరుకుని, 10 నుంచి 11.30 గంటల వరకు 99వ ఇండియన్ ఎకనామిక్స్ అసోసియేషన్ సదస్సులో పాల్గొంటారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ప్రత్యేక విమానంలో బయల్దేరి అమరావతికి వెళ్లారు.

# మనకో.. గోల్ఫ్ కోర్టు



- ఏర్పేడులో పర్యాటక విశ్వవిద్యాలయం
- 333 ఎకరాల్లో ప్రైవేటు పర్యాటకం
- ప్రణాళికలు రూపొందిస్తున్న అధికారులు


ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతున్న చిత్తూరు జిల్లాను పర్యాటకంగా మరింత అభివృద్ధి చేసేందుకు అధికారులు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. జిల్లా వ్యాప్తంగా ఎత్తైన కొండలు, ప్రకృతి రమణీయ ప్రదేశాలు, ఆహ్లాదకర వాతావరణం ఉన్నా ఇప్పటి వరకూ ఆధ్యాత్మిక సందర్శకులే తప్ప.. ప్రకృతి, వినోదాత్మక పర్యాటకులు తక్కువే. అందుకే, తిరుమలకు వచ్చే భక్తులను ఇలాంటి ప్రాంతాల వైపునకూ ఆకర్షించేలా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

**ఈనాడు, తిరుపతి:** తిరుపతి పరిసర ప్రాంతాల్లో గోల్ఫ్ కోర్టుతోపాటు ఏర్పేడులో పర్యాటక విశ్వవిద్యాలయాన్ని నెలకొల్పేందుకు సిద్ధమవుతున్నారు. ఇందుకోసం ఎక్కడెక్కడ భూమి అందుబాటులో ఉందనే అంశాన్ని రెవెన్యూ అధికారులతో కలిసి పరిశీలిస్తున్నారు. జిల్లా పరిధిలో ప్రైవేటు పర్యాటకాన్ని ప్రోత్సహించేందుకు అనువుగా 333.20 ఎకరాల భూమిని సేకరించాలని నిర్ణయించారు. దీనికి సంబంధించి ఇప్పటికే కొన్ని ప్రాంతాల్లో ... మిగతా 7లో



## ఇమ్రాన్.. తుపాన్

పరుగులు: 39
బంతులు: 14
బౌండరీలు: 14
సిక్సులు: 77
జట్టు: కలకడ ఎస్వీ డిగ్రీ కళాశాల



తిరుపతి నగరపాలక సంస్థలో డీఈఈ-1గా విధులు నిర్వర్తిస్తున్న పి.వెంకటప్రసాద్ నల్లా కనెక్షన్ ఇచ్చేందుకు లంచం తీసుకుంటూ శుక్రవారం అవినీతి నిరోధక శాఖ దాడుల్లో పట్టుబడ్డాడు.

## బాల్యం.. బలిపీఠం


NH - 565
(ROB)